**ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరములో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశము కొరకు ప్రకటన**

**తేదీ: #Approved Date#**

**పత్రిక ప్రకటన**

ఆంధ్రప్రదేశ్ లోని 163 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాల) లో 2025-26 విద్యా సంవత్సరమునకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశము కొరకై ఆన్ లైన్ ద్వారా MPC /BiPC/MEC/CEC గ్రూప్ లలో ఉచిత విద్య పొందగోరు విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఆదర్శపాఠశాలలలో బోధనామాధ్యమము ఆంగ్లములో ఉండును. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు.

ప్రవేశ అర్హతలు:

1. సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచారము కొరకు వెబ్ సైట్ https://apms.apcfss.in మరియు https://cse.ap.gov.in చూడగలరు.

2. దరఖాస్తు చేయు విధానము: అభ్యర్థులు పైన తెలుపబడిన అర్హత పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాత తేదీ.17.03.2025 నుండి 22.05.2025 వరకు net banking/credit/debit card లను ఉపయోగించి gate way ద్వారా అప్లికేషన్ రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబరు కేటాయించబడును. ఆ జనరల్ నెంబరు ఆధారంగా వెబ్ సైట్ https://apms.apcfss.in మరియు https://cse.ap.gov.in లో దరఖాస్తు చేసుకొనవలయును.

3. దరఖాస్తు చేయడానికి రుసుము: OC, BC మరియు EWS లకు రూ.200/- (అక్షరములా రెండు వందల రూపాయలు మాత్రమే) SC మరియు ST లకు రూ.150/- (అక్షరములా నూట యాభై రూపాయలు మాత్రమే).

4. ప్రవేశములు 10 వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వబడును. ఇతర వివరములకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను గాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని / మండల విద్యాశాఖాధికారిని సంప్రదించగలరు.

**VIJAY RAMA RAJU V**
**పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఆం.ప్ర. ఆదర్శ పాఠశాలలు,**
**ఆత్మకూరు గ్రామం, మంగళగిరి మండలం,**
**గుంటూరు జిల్లా, అమరావతి.**

వరకు
అన్ని దిన పత్రికలకు.

Digitally signed by
VIJAY RAMA RAJU V
Date: 12-03-2025
10:29:37